# ముకుందం

—ఎస్. ఆర్. శేషుబాబు

ముకుందం అదృష్టవంతుడన్నది ఒక నాటిమాట. కాని యిప్పుడు నిజంగా ముకుందం దురదృష్టవంతుడు కూటికి గుడ్డకు నోచుకోని దరిద్రుడు. ఎదిగిన చెల్లెళ్ళను: కూతుళ్ళను యింట్లో పెట్టుకొని భవిష్యత్తును తలవని అవివేకి. జీవితంలో రాజీపడలేక బతుకుతున్న నిర్భాగ్యుడు. అన్నిటికన్నా మించిన క్వాలిఫికేషన్ బి ఇ.

దర్జాగా పదిమందిలో తలెత్తుకొని తిరిగే అదృష్టానికి నోచుకొని ముకుందం తలవంచుకొని నడుస్తున్నాడు. ఎక్కడికి? ఎక్కడికి వెళ్ళాలి. ఏదో చెయ్యాలి. ఎలాగో సంపాదించాలి గంపెడు సంసారాన్ని ఆదుకోవాలి ఆలోచనలతో రావాలనుకున్న ప్రదేశం చేరాడు. రావాలనుకన్న ప్రదేశానికైతే వచ్చాడుగాని కలవాలనుకున్న మనిషి ఆదరిస్తాడో, నిరాదరిస్తాడో అతనికే తెలియటంలేదు. గుండెదడదడ కొట్టుకోవటం ప్రారంభించింది. గుండె దడను అదుపులోకి లాక్కోవాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు చివరికి తెగించాడు. "వల్లకొచ్చి ముంత దాచుకోవడమెందుకు" కని సిగ్గు విడచి "వెంకాయ్" తనలో తానే గొణుక్కున్నాడు గొంతు సవరించుకొని కొంచెం ముందుకు వెళ్ళి "వెంకాయ్ పిలిచాడు. ఆ పిలుపు నిరాశనింపుకొని అహంకారాన్ని అణచుకొని పిలిచినట్లయింది. జవాబు లేకపోవటంతో సహనాన్ని తెచ్చుకొని మళ్ళీపిలిచాడు.

పిలిచిన వ్యక్తి బయటకొస్తాడు. తన విషయం అతనికి చెప్పాలి. ఎలా చెప్పాలి. అతనిలో జాలి, దయ, నమ్మకం కలిగేలా చెప్పాలి ఆదరణతో, అప్యాయతతో తన్నాదుకోవాలి లోపలినుండి "లేడు, బజారు కెళ్ళాడు, ఇప్పుడేవస్తాడు" మాటలు వినిపించాయి. నిరాశ ముఖంనిండా నిండిపోయింది. వెంటనే "తప్పకుండా వస్తాడుగదా" అన్నాడు.

ఎంతో ఆశతో వచ్చిన మనిషి కలువనేలేదు. చెప్పాలనుకున్న విషయం మరలా ఒకసారి నెమరు వేసుకొన్నాడు. కావాలనుకున్న సహాయం ఇంకా ఇంకా ఆలస్యమౌతుంది. ఎక్కడి కెళ్ళాడో? ఏమో, అయినాఅతనిని పిల్చిగాని ఒకటికి పదిసార్లు తిరగాలి గాని ఇంతలోనే ఎలా కలుస్తాడు. ఎదురుగ 'సత్రం' కనబడింది. వెంటనే ఒక ఆలోచనకూడ కల్గింది. వెంకాయ్ ఇంటికి వెళ్ళాలంటే ఈ దారినే వెళ్ళాలి గడా ఇక్కడ కూర్చుంటే సరి తప్పకుండా కలుస్తాడు. ఆలోచన రావటం, పాటించడం జరిగిపోయింది. అలా ఎంతసేపు కూర్చున్నాడో ముకుందానికి తెలియదు. అయినా సహనం పోలేదు. కలిసి మాట్లాడాలన్న ఆశ ఎక్కువయింది.

ముకుందం ఆకాశంలోకి చూస్తున్నాడు. మెల్లగా చూపు క్రిందకు దించాడు. ఎదురుగ చెట్టుమీద పక్షుల కోలాహలం వింతగా చూస్తున్నాడు.

మనిషిపడే తాపత్రయమంతా సుఖంగా బ్రతకడం కోసమే, ఆ సుఖ జీవనానికి కావలసింది జాలి, దయ, సహనం, ఓర్పుకాదు డబ్బు. అదివుంటే బాధ, నిరాశ, నిస్పృహాలే వుండవనుకుంటూ, డబ్బువిలువ మనిషి అంచనాలు వేసి నిర్ణయించలేదు. ముకుందం తిరిగి బజారువైపు దృష్టి మళ్ళించాడు. వెంకాయ్ జాడలేదు. "వెంకాయ్" సుఖజీవి, వాడికేబాధల్లేవు హాయిగ సంపాదించి ఖర్చుపెడుతున్నాడు. ఒకరికోసం కష్టపడాల్సిన అవసరం వాడికి లేదు. వాళ్ళిద్దరు మొగుడూ—పెళ్ళాం ఒకప్పుడు తనక్రింద ప్యూనుగా చేసిన 'వెంకాయ్' ఈనాడు హాయిగా కాలుమీద కాలేసు కుర్చొని తింటున్నాడు.

ముకుందం ఆలోచనలు గతాన్ని పెకలించుకొచ్చి తన ముందేశాయి. అప్పుడు ముకుందం ఇంజనీరు. తన చుట్టూ ఎప్పుడూపదిమంది తిరుగుతూనే వుండేవాళ్ళు ఆరోజు లిప్పుడులేవు ఆ హోదా లేదిప్పుడు. జీవితంలో ఎప్పుడైనా మళ్ళీ ఆ హోదా, ఆదర్శం తనకొస్తే బాగుండు ననుకున్నాడు,


ఎల్లప్పుడు

లలిత కాఫీ పౌడరునే వాడండి



లలిత కాఫీ వర్క్సు
జనరల్ బజార్,
శికింద్రాబాదు—1.

ముకుందం బి. ఇ. అయిందనిపించే సరికి తండ్రి జావకారి పోయాడు. కొవ్వొత్తిలా ఆరిపోయాడు. ఎరిగిన ఇద్దరు చెల్లెళ్ళు తనవైపు జాలిగా చూస్తుంటే క్షణం వాళ్ళముందు నిలుచోలేకపోయాడు. అప్పుడే పెళ్ళిచేసుకోవాలనే తలంపొకటివచ్చింది. తనకొచ్చే కట్నం పైకంతోనైనా యిద్దరి చెల్లెళ్ళను కడతీర్చవచ్చునుకున్నాడు. ఏ తండ్రైనా తనబ్రతుకెలావున్నా తనపిల్లలు మంచి హోదాలో వుండాలని కలలు గంటారు. కాని కట్నాలసమస్యను ఎదుర్కొనేదెలా? ఉద్యోగంచేస్తే ఈసమస్యకొక మార్గం వుంటుందనుకున్నాడు కానీ వుద్యోగంఅంత తొందరలో వస్తుందా? అందుకని పెళ్ళిచేసుకోవటం ఉచితమనిపించింది. వెంటనేచేసుకున్నాడు. ముకుందం ఒక యింటివాడయ్యాడన్న వార్త విని సంతోషించినా, ఆ సంతోషాన్ని ఎక్కువకాలం భరించలేక ముకుందాన్ని ఒంటరిచేసి వెళ్ళాడు వాళ్ళతండ్రి.

ముకుందం బి. ఇ పట్టాపట్టుకొని ఉద్యోగాన్వేషణకు ప్రయాణమయ్యాడు వారంరోజుల శ్రమలో ఒక చిన్న ఉపాయం ఆలోచించాడు. అంతే రెండో రోజు టేబిల్ క్రిందగా తనకొచ్చినకట్నం ఆఫీసరుగారికి "కట్నం" గా సమర్పించాడు. అంతమాత్రాన వుద్యోగం వచ్చిందనుకోవటం పొరబాటే, ఆయన మరొకరిపేరుచెప్పి అక్కడకు వెళ్ళి తన పేరు చెప్పమన్నాడు. (కట్నం విషయం కాదుసుమండీ) ముకుందం సరేనన్నాడు.

పెద్దభవనం, లోపల ఇంద్రమహేంద్రజాలం లావుంది. ఆదేదో మయసభనుకున్నాడు. ముందువరండాలో సోఫాల మర్చబడివున్నాయ్. కూర్చుంటే అరిగిపోతుందేమోనన్న భయంతో జంకుతూనే కూర్చున్నాడు. ఆఫీసరుగారు వచ్చారు. లేచినమస్కారం బాణం వదిలాడు. "హౌ ఆర్ యు" "వాట్ డు యు వాంట్"అన్నాడు. "నేను ముకుందాన్నండి. బి ఇ. ఫస్టుక్లాసులో ప్యాసయ్యాను." వినయం పుట్టిపడేలా అన్నాడు.

మీరు బి. ఇ ప్యాసయ్యారని చెప్పటానికి నేనుతప్ప మరెవ్వరూ దొరకలేదా మీరు దయచేయండయ్యా, దయచేయుండి. కొంచెంకూడ విశ్రాంతిలేదు. అయినా మీకేదైనా పనివుంటే ఆఫీసుకి రండి"

"అదికాదుసార్, రామారావుగారు తమర్ని ఇంట్లోనే కల్సుకోమన్నారు సార్"

"ఓ అలాగా! కమాన్, రండి లోపలికొచ్చి కూర్చోండి. ముందేచెప్పాల్సింది మీరిమాట అనవసరంగా నోటికొచ్చినట్లు మాట్లాడాను. ముకుందంగారు మీరేనన్నమాట. ఇంతక్రితమే రామారావుగారు ఫోన్ కూడా చేశారు. "బోయ్ రెండు కూల్‌డ్రింక్స్" ఆర్డరిచ్చాడు.

సోమవారం కలవండి. సర్టిఫికెట్స్ అన్నీ వెంటతెచ్చుకోండి. అక్కడే అపాయింటింగ్ ఆర్డర్స్ ఇస్తాను.

"నమస్కారం వెళ్ళస్తానుసార్"

"సోమవారం వచ్చేయండి"

ఇప్పుడు ముకుందం ఇంజనీరు అతని పద్ధతివేరు, పెద్దభవనం, భవనంచుట్టూ గార్డెన్స్, ఇంట్లో నౌకర్లు, కార్లు ఓహో ముకుందం క్రింద కాలుపెట్టడం లేదంటే కారణం ఇది. డబ్బు ఎంతపనైనా చేయిస్తుందది నిజం. నిజంగా ముకుందం అదృష్టవంతుడు. డబ్బు, హోదా వీటిల్లోపడి చెల్లెళ్ళ విషయం మరచిపొయ్యాడు. తనపిల్లలు చెల్లెళ్ళెంతయ్యేవరకు తనకే తెలియదు. కాలం మారింది. సంసారం పెరిగింది, ముకుందంహోదాలో వున్నా జీతం చాలనంటోంది. కారణం జీవితంలో నిర్ణీతమైన అభిప్రాయం లేకపోవడమే దేశంలో ఒక్కసారిగా ఇంజనీర్లకు ఉద్యోగాలు తీసేశారు.

ఇంజనీరు ముకుందం సామాన్యపు జీవిలా ఇప్పుడు ముకుందంగా పిలువబడుతున్నాడు. కుటుంబాన్ని గడపటానికేదైనా చిన్న వుద్యోగంకోసం అన్వేషణ సాగిస్తాడు.

ఇప్పుడు ముకుందం సంఘంలో మామూలు ముకుందంగా వుంటున్న

(16వ పుటలో చూడుము)

నెర్వాటాన్

ఆయుర్వేద రసాయన యోగము.

బలమును, రక్తవృద్ధిని కలిగించును. జీర్ణశక్తిని పెంపొందించును.

220 మి.లి. సీసా రు. 6-75

ఆయుర్వేదములో రక్తపోటు గుండెదడ, ధాతునష్టము మొదలగువాటికి మంచి ఔషధములు గలవు. వివరములు తెలిపినవారికి సలహాలు ఇవ్వగలము.

ఇండియన్ మెడిసన్ హౌస్
విజయవాడ-2

గ్రంథ సమీక్ష:

# నేను చదివిన పుస్తకము

## శంకర స్తవము

కర్త : కవిభూషణ శ్రీ ఆంద్ర శేషగిరిరావు
పుటలు : 88
వెల : రూ. 1-00
ప్రతులకు : శ్రీవత్స ప్రకాశకులు లక్ష్మిపతిరాయపేట, పాలకొల్లు పశ్చిమ గోదావరి.

శ్రీ శంకర భగవత్పాదుల విరచిత శివానందలహరికి ఈ కృతి పద్యానువాదం. రచన మధురంగాను, భక్తిరసపూరితంగాను సాగింది. శ్రీ శేషగిరిరాయ కవిశేఖరుని కవితలో భావగాంభీర్యం శబ్దమాధుర్యం సమపాళ్ళుగా వుండడంతో తెనిగింపు మనోహరంగా వుంది. ప్రతి పద్యానికి తాత్పర్యంకూడ చేర్చడంతో పాఠకులకు గ్రంథం మరింత ప్రయోజనకారి అయింది.

ఈ గ్రంథంలో రచయిత 'ఉమా స్తవము' కూడ చేర్చి కృతికి పరిపూర్ణత సంతరింప చేశారు.

జి. రామకృష్ణారావు.

## ముకుందం

(8వ పుట నుండి)

దగ్గరనుండి, తెలిసిన మిత్రులే చూసి ముఖం చాటేసుకుంటున్నారు. ఎవరైనా కలిస్తే తనేమైనా మళ్ళీ సాయం అడుగుతాడేమోనని ముందుగానే వాళ్ళు కష్టాలను ముకుందం ముందు వెళ్లబుచ్చుకొనేవారు

ఒక మిత్రుడు కలసి "ఒరే ముకుందం నిన్ను చూస్తుంటే నిజంగా బాధ జాలేస్తుందిరా, కానీ నా సంగతి నీకు తెలిసిందేగదరా. నాకు తెలిసిన ఆఫీసరు ఒకరున్నాడు అతనికి ఓ వందరూపాయలు దక్షిణ ఇస్తే ఏదో ఒకటి చూస్తాడు. అని సలహాచెప్పి వెళ్ళాడు ఇప్పుడా వంద రూపాయలకోసం వెంకాయిని కలవాలనుకుంటున్నాడు వెంకాయ్ పాలవ్యాపారం చేస్తుంటాడు. పిల్లలు లేరు సంపాదన చాలావుంది,

"నమస్కారం బాబుగారు" అన్న వెంకయ్ మాటతో గతంనుండి తేరుకున్నాడు, తన విషయాన్నంతా పూసగుచ్చినట్లు చెప్పాడు వెంకాయ్ అంతా విని సానుభూతి తెలియపరచాడు.

"మీరిక్కడే వుండండి సార్, నేను యింటికెళ్ళొస్తాను" అంటూ పరుగులాంటినడకలో వెళ్ళాడు. వాడివాలకం చూస్తే సహాయం చేసేట్లే వున్నాడు. ఉద్యోగం వచ్చినట్లుగానే ఫీలయ్యాడు ముకుందం. కళ్ళు చెమ్మగిల్లాయి.

"బాబు మీరు మరోలా అనుకోకపోతే ఒక్కవిషయం ఈసంగతంతా నా ఆడదానితో సెప్పాను బాబూ, అదేమో ఏదన్నా కుదవపెట్టుకొని ఇమ్మందండి. తమరిమీద నమ్మకం లేక కాదండీ, ఆ ఎదవది ఈ లోకం బలేసెడ్డదండీ. నేనూ ఆడదాన్ని అడగకుండా ఎప్పుడూ పైస కరచుపెట్టనీదండీ" అని దీనంగా వాడు చెప్తుంటే అసలెప్పుడొచ్చాడో కూడ తను గమనించనైనాలేదు సదరు మనముకుందం.

ముకుందం ముఖంలో రంగులు మారాయి. నిలబడిలేకపోయాడు. "రేపు కనబడతాను" అంటూ కాళ్ళీడ్చుకుంటూ అక్కడ నుండి కదిలాడు.

ఇంటికొచ్చాడు ముకుందం. అందరూ తలోప్రక్కనపడి నిదరపోతున్నారు. ఏ ఒక్కరి ముఖంలోనూ ఆనందంలేదు. సంతృప్తిలేదు భార్య దీపం ముందు కూర్చొని మంగళసూత్రం కళ్ళద్దుకుంటుంది. అది చూసిన ముకుందానికి దుఃఖం ఆగలేదు భళ్ళున ఏడ్వాలనుకున్నాడు. తన భార్యమెడలో మంగళసూత్రం అడిగితీసుకొని "వెంకాయ్" దగ్గర తాకట్టు పెట్టాలనుకున్నాడు. ఇక్కడిపరిస్థితి చూసి ఇక ఆ ప్రయత్నం బలవంతంగామానుకున్నాడు.

"వెంకాయ్ నే ప్రాధేయపడాలి. ఆలోచనలో సాయంకాలం వెంకాయ్ ఇంటికెళ్ళాడు. వెంకాయ్ కలిశాడు. కానీ వాడన్న మాటలు ఎంత యదార్థాలో ముకుందానికిప్పుడు తెలిసింది" మొన్నటిపరకూ ఇంజనీరువుద్యోగం చేసినోడివిగందా నిబ్బతు కిలాగుంటుంగని వూహించావా! బాబూ నీవు నోటు రాసిచ్చినా నేను డబ్బు ఇవ్వను బాబు. అతనిఆశల చిగుళ్ళు వెంకాయ్ సమాధానంతో వాడిపోయాయి తిరిగి ఇంటి ముఖం పట్టాడు డబ్బు... డబ్బు... అంటూ అరుస్తూ వీధి మలుపుదాటాడు ముకుందం. ★